క్లుప్తంగా

వరికెపూడిశెల ఎత్తిపోతలను తప్పనిసరిగా నిర్మిస్తాం

ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు



బొల్లాపల్లి: వరికెపూడిశెల ఎత్తి పోతల పథకాన్ని అన్ని అనుమతులు రాగానే నిర్మాణం చేపడతామని నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. అయ్యన్నపాలెంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. గ్రామానికి చెందిన రాట్లావతు మూర్తి బాయికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1.10 లక్షల నగదు చెక్కు అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడారు. వరికెపూడిశెల ఎత్తి పోతల పథకానికి కేంద్రం నుంచి పర్యావరణ, నిర్మాణ అనుమతులు త్వరలోనే వస్తాయని, ఈ మేరకు కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ ప్రాంతం సస్యశ్యామలం కావడానికి తాగు, సాగు నీరు అందించేందుకు అన్ని విధాలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఎక్కడైనా సమస్య ఉంటే స్థానిక నాయకులు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నేత మక్కెన మల్లికార్జున రావు ఉన్నారు.

ఘనంగా శ్రీనల్లంత ఆంజనేయస్వామి తిరునాళ్ల

రొంపిచర్ల: మాచవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ నల్లంత ఆంజనేయస్వామి తిరునాళ్ల శనివారం ఘనంగా జరిగాయి. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక అలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామస్తులు మొక్కుబడి ప్రభలు ఏర్పాటు చేసి, ప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. పోలీసులు శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

అమరవీరుల స్మారక సభను విజయవంతం చేయాలి



చిలకలూరిపేటటౌన్: అమర వీరుల త్యాగాలను స్ఫూర్తిగా.. ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఈ నెల 13న తుమ్మలపాలెంలో నిర్వహించే అమరవీరుల స్మారక సభ కర పత్రాలను పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అప్పటి ప్రభుత్వ కౄరత్వానికి బలైన 17మంది వీరుల స్మృతి చిహ్నాలను తుమ్మలపాలెంలో ఏర్పాటు చేసుకున్నట్లు వెల్లడించారు. రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, నాయకులు పేలూరి రామారావు, ఆరాధ్యుల రామకృష్ణ, నాయుడు శివ, బి.భగత్‌సింగ్ పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిసకావొద్దు..



శావల్యాపురం: యువత చెడు వ్యసనాలకు బానిసై..జీవితాలను నాశనం చేసుకోవద్దని నరసరావుపేట డీఎస్పీ సి.విజయభాస్కరరావు పేర్కొన్నారు. కనమర్ల పూడి గ్రామంలోని ఎస్సీ కాలని ప్రధాన కూడలిలో శనివారం సాయంత్రం ఆయన పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పేకాట, అసాంఘిక కార్యాకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. గ్రామాలపై దృష్టి సారించి, ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఉండాలనే ఉద్దేశంతో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. గ్రామాల్లో ఎమైనా ఇబ్బందులు ఉంటే.. పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామంలోని సమస్యలను గ్రామస్తులు డీఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు. వినుకొండ రూరల్ సీఐ ఎస్.రమేష్‌బాబు, ఎస్సై గల్లా రవికృష్ణ, సర్పంచ్ తన్నీరు భారతి, ఎంపీటీసీ సభ్యురాలు ముట్లూరి మరియమ్మ, గ్రామ పెద్దలు తన్నీరు అంకారావు, బోడెపూడి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మహిళా పోలీసు మేనకా తిరుమలదేవి పాల్గొన్నారు.

క్రికెట్ ప్రీమియర్ పోటీలు ప్రారంభం

ముప్పాళ్ళ: రంజాన్ ఈద్ సందర్భంగా ఎం.సీ.సీ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ముప్పాళ్ళ క్రికెట్ ప్రీమియర్ లీగ్-15 పోటీలను ఎస్సై ఎం.పట్టాభిరామయ్య శనివారం ప్రారంభించారు. పోటీలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ సందర్భంగా క్రీడా దుస్తులను అందించారు. కార్యక్రమంలో కొప్పరం జిలాని, షేక్‌సుబానీ, పఠాన్‌రఫీ, సయ్యద్‌అన్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా స్పందన చూస్తుంటే..వైఎస్ జగన్‌కే మళ్లీ పట్టం

'జగనన్నే మా భవిష్యత్తు'లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ బ్రహ్మారెడ్డి



19వ వార్డులో మహిళకు కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, డాక్టర్ బ్రహ్మారెడ్డి

నరసరావుపేట: నియోజకవర్గంలోని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కావాలనుకుంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని 19, 20, 31 వార్డుల్లో బాపట్ల నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. పాల కేంద్రం, పల్నాడు బస్టాండ్, మిట్ట బజారులలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ఇంటింటికీ తిరిగారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వాల మధ్య పాలన, సంక్షేమ పథకాల వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు. ఐదు ప్రశ్నలను సంధించి.. సమాధానాలు తెలుసుకున్నారు. ఇంటి పెద్ద అనుమతితో తలుపునకు 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కరు అంటించారు. కర పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతున్నాయా..? లేదా..? అనే విషయాలను తెలుసుకున్నామని వెల్లడించారు. సీఎం వైఎస్ జగన్ పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. 2014 ఎన్నికలకు రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ వంటి అనేక హామీలిచ్చి.. నెరవేర్చని నైజం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడిదని దుయ్యబట్టారు. ఇప్పుడు యువగళం పేరుతో ఆయన తనయుడు లోకేష్ మళ్లీ అవే హామీలిచ్చి ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని..ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. డాక్టర్ గజ్జల గజ్జల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పార్టీదని తెలిపారు. ప్రజా స్పందన చూస్తుంటే వై నాట్ 175 అనే నినాదం..ఆచరణ సులభతరమని తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బత్తుల లక్ష్మీపద్మలత, కారుమంచి మీరావలి, కనకదుర్గమ్మ ఆలయ కమిటీ మెంబరు నిడమానూరి కల్యాణి సురేంద్ర, కోటప్పకొండ దేవస్థాన కమిటీ మెంబరు దొడ్డా బ్రహ్మారెడ్డి, వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వేముల శివ, హాలీవుడ్ రఘు, బీసీ వెంకట్, తన్నీరు చంద్రశేఖర్, బాదుల్లా, కురుగుంట్ల కోటిరెడ్డి, షేక్ మాబు పాల్గొన్నారు.

ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం అందించటమే లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



దస్ట్‌బిన్ వద్ద మహిళల అభ్యంతరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచి ప్రజలకు సౌకర్యంతమైన జీవితాన్ని అందించడమే.. ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొంతకాలంగా పట్టణంలో ఉదయం 7 గంటలకే పారిశుద్ధ్య నిర్వహణపై తనిఖీ చేస్తున్న ఆయన శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాసరావుతో కలిసి ద్విచక్రవాహనంపై 19వ వార్డులో పర్యటించారు. మురుగు కాలువలు, డస్ట్‌బిన్ పాయింట్లు తనిఖీ చేశారు. వాటిని వెంటనే శుభ్రపర్చాలని సిబ్బందికి సూచించారు. స్థానికులను పలకరిస్తూ.. పారిశుద్ధ్య నిర్వహణ, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. సచివాలయ, వలంటీర్ సేవలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే వెంట బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, మున్సిపల్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ కలిగిన జీవనం కొనసాగించాలి

ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్సాహంగా ఫేర్‌వెల్ డే



ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న కార్యదర్శి కరీంమొహిద్దీన్, ఎండీ మస్తాన్ షరీఫ్

నరసరావుపేట రూరల్: క్రమశిక్షణ కలిగిన జీవనం కొనసాగిస్తే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ షేక్ మీరావలి పేర్కొన్నారు. కేసానుపల్లిలోని కళాశాలలో శనివారం బీటెక్ 4వ సంవత్సరం విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శలు ఆకట్టుకున్నాయి. కేక్‌ను కట్ చేసి, సీనియర్లకు జూనియర్లకు వీడ్కోలు పలికారు. చైర్మన్ మీరావలి ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, పెద్దల పట్ల గౌరవం ఎప్పటికీ మరువకూడదని సూచించారు. విద్యార్థి దశలో అలవర్చుకున్న నడవడిక భవిష్యత్తుకు బాటలు వేస్తుందని వివరించారు. ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని.. వాటిని అందిపుచ్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి షేక్ కరీంమొహిద్దీన్, ఎండీ షేక్ మస్తాన్ షరీఫ్, ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, విభాగాధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

ముందుగా మేల్కొంటే క్యాన్సర్ ముప్పు ఉండదు



మొబైల్ వాహనం వద్ద క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు..

యడ్లపాడు: చిలకలూరిపేట రోటరీ క్లబ్, ఉన్నవ సామినేని చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ శిబిరం శనివారం ఉచితంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ సామినేని కోటేశ్వరరావు, క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా ఏపీ మద్య విమోచన కమిటీ చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి, ఏపీ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ లంకా రఘురామిరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. బోయపాలెంలోని శ్రీ అనంతలక్ష్మి నూలుమిల్లు ప్రాంగణంలో హైదరాబాద్‌కు చెందిన వైద్య నిపుణులు హిమని(రేడియేషన్ అంకాలజీ), మేఘన (గైన కాలజిస్టు), హిమ బిందు (జనరల్ మెడిసిన్) వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక మొబైల్ వాహనం ద్వారా 110 మంది మహిళలకు రొమ్ము గడ్డలు, గర్భాశయ కాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో క్యాంపు డైరెక్టర్ డాక్టర్ కందిమళ్ల వాసుదేవ్, రోటరీ క్లబ్ కార్యదర్శి హరిదాసులు శ్రీనివాసరావు, సభ్యులు గల్లా సాంబ శివరావు, టి.వెంకటేశ్వరరావు, బొల్లినేని ప్రసాద్, దండా లక్ష్మీనారాయణ, గోగినేని నాగేశ్వర రావు, గోరంట్ల పున్నయ్య చౌదరి, చెరుకూరి కాంతయ్య, పరాంకుశం శ్రీనివాసరావు, కందిమళ్ల అంజి బాబు, అంబటి రాజశేఖర్, ఆళ్ళ వేమనారెడ్డి, చిలుకూరి శ్రీనివాసరావు, కాపు వెంకటరావు పాల్గొన్నారు.

మిర్చి బస్తాల చోరీ..

యడ్లపాడు: కల్లాంలో ఉంచి మిర్చి బస్తాలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయిన ఘటన ఆలస్యంగా శనివారం వెలుగు చూసింది. బాధిత రైతు వివరాల మేరకు.. కారుచోల గ్రామానికి చెందిన జాజుల సుబ్బారావు ఆరెకరాలో మిర్చి పంటను సాగు చేశాడు. కారుచోల - యడ్లపాడు మార్గంలో ఉన్న ఈద్గా సమీప పొలంలో గురువారం మధ్యాహ్నం సుమారు 2.5 క్వింటాళ్ల మిర్చి బస్తాలను విక్రయించేందుకు పరదా కప్పి ఉంచాడు. ఇంటికి వెళ్లి వచ్చి చూసే సరికి మిర్చి బస్తాలు కనిపించలేదు. వాటి విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అదే రోజు ద్విచక్ర వాహనంపై మిర్చి బస్తాలను తీసుకెళ్తున్న కొందరిని చూసినట్లు గ్రామస్తులు చెప్పారని బాధితుడు వెల్లడించాడు. ఈ మేరకు స్థానిక పోలీసులను సుబ్బారావు ఆశ్రయించి, ఫిర్యాదు చేశాడు.

ప్రభలకు అనుమతి తప్పనిసరి

శావల్యాపురం: గంటావారిపాలెంలో శ్రీ వీరాంజనేయ స్వామి తిరునాళ్ల వేడుకలు ఈ నెల 11న నిర్వహించనున్నట్లు ఎస్సై గల్లా రవికృష్ణ శనివారం తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకోవాలన్నారు. ప్రభలు ఏర్పాటు చేసే స్థలాలను ముందుగానే చెప్పాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి స్థాపన



చిలకలూరిపేటటౌన్: ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి నెలకొంటుందని పాస్టర్ ఎంఎస్ మూర్తి పేర్కొన్నారు. యూనైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఏసుక్రీస్తు చాటిన క్షమ, దయాగుణం, ప్రేమ మార్గాల వైపు సమాజం నడవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. తహసీల్దారు కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమై.. అడ్డరోడ్డు సెంటర్ మీదుగా ఎన్ఆర్‌టీ, చౌత్రా, గడియార స్తంభం సెంటర్ల మీదుగా కొనసాగింది. పాస్టర్లు నందమూరి క్రిస్టర్, విన్సెంట్ పాల్, ఎం. శ్యామ్యూల్‌రాజ్, రాజరత్నం, ఎస్.అబ్రహాం, థామస్, చార్లెస్ పాల్గొన్నారు.

ఈస్టర్ ప్రార్థనలకు.. ఏర్పాట్లు పూర్తి



బైబిల్ ఫెయిత్ లూథరన్ చర్చి

నాదెండ్ల: మండలంలోని అన్ని చర్చిల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. గణపవరం చవిటిపాలెంలోని బైబిల్ ఫెయిత్ లూథరన్ చర్చిలో ఈస్టర్ వేడుకలు నిర్వహించనున్నట్లు పాస్టర్ బర్నబాస్ శనివారం చెప్పారు. ఉదయం పితృల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి, స్మరించుకోనున్నట్లు తెలిపారు. అనంతరం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలో క్రీస్తు పునరుత్థానంతో శాంతి అనుగ్రహించబడుతుందని క్రైస్తవుల ప్రగాఢ విశ్వాసం.

ఇదే ప్రజా స్పందన..!
మా నమ్మకం నువ్వే జగన్ ..



ఈపూరు సచివాలయంలో ప్రచార ప్రారంభ కార్యక్రమం..



వయ్యకల్లు ఎస్సీ కాలనీలో ప్రచారం



కొత్తపాలెం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రచారం



మనస్ఫూర్తిగా మద్దతిస్తూ.. స్టిక్కర్ని స్పృశిస్తూ..

ఈపూరు: 'జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో కొండ్రముట్ల, కొచ్చర్ల, ఈపూరు, ఊడిజర్ల, ఇనిమెళ్ల గ్రామాల్లో శనివారం ప్రారంభమైంది. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. మండల కన్వీనర్ కోపెల దేవరాజ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయని చెప్పారు. ఈపూరు సర్పంచ్ చెంచయ్య, గోనుగుంట్ల వెంకట హనుమయ్య, కాకనబోయిన శ్రీను, బోండాల శ్రీను, మూలె అంకిరెడ్డి, ఉయ్యాల సాంబయ్య, నర్సారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ప్రచారం..

రొంపిచర్ల: అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో 'మా నమ్మకం నువ్వే జగన్' ప్రచారం కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. పరగటిచర్లలో జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబుల్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గాదె రామిరెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను, గత ప్రభుత్వానికి, సీఎం వైఎస్ జగన్ పాలనకు వ్యత్యాసాలను వివరించారు. స్టిక్కర్ల ప్రతి గృహానికి అంటించారు. గ్రామ సర్పంచ్ కామినేని ఆదెయ్య, వెంకయ్య, బి.వెంకట్రావు, మందపాటి రమేష్, బడుగుల కోటేశ్వరరావు, రూపులు, కోమటినేని ఏడుకొండలు, పగడాల వెంకయ్య, జి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అప్పాపురంలో..

నాదెండ్ల: అప్పాపురం గ్రామంలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని గృహ సారథుల కన్వీనర్ పఠాన్ సుభాని నిర్వహించారు. ప్రతి గృహాన్ని సందర్శించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కో-ఆప్షన్ మెంబర్ మూసా అహ్మద్, మాజీ ఉప సర్పంచ్ షేక్ మస్తాన్‌వ లి, జానీ బాషా పాల్గొన్నారు.

నూజెండ్లలో..

వినుకొండ(నూజెండ్ల): జగనన్నే మా భవిష్యత్ - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఉప్పలపాడు, జంగాలపల్లి, ముప్పరాజువారి పాలెం, పుచ్చనూతల తదితర గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రచారం నిర్వహించారు. ప్రతి కుటుంబం పొందిన లబ్ధిని వివరిస్తూ.. స్టిక్కర్లను గృహాలకు అంటించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, జెడ్పీటీసీ జడ్డా సుబ్బులు రామయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, గుర్రప్పనాయుడుపాలెం సొసైటీ చైర్మన్ పారా వెంకటేశ్వర్లు, త్రిపురాపురం ప్రెసిడెంట్ గొట్టం బ్రహ్మారెడ్డి, చప్పిడి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ పట్టణంలో..

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని 3వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ దేవళ్ల అంజమ్మ, వినుకొండ నియోజకవర్గ కన్వీనర్ శివ, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ నరాలశెట్టి శ్రీనివాసరావు, 20వ వార్డు కౌన్సిలర్ నంది నరసింహరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రవీణ్‌కుమార్, నాగూర్, షరీఫ్, సుబ్బారెడ్డి, అయ్యప్ప, దుర్గారావు, సుభాని, సచివాలయ కన్వీనర్ ఫిలిప్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు.

లబ్ధిదారుని చెంతకు సంక్షేమం


బొల్లాపల్లి: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం 2వ రోజు శనివారం రేమిడిచర్ల, గుమ్మనంపాడు, గరికపాడు, గండిగనుమల, పలుకూరు, మూగచింతల పాలెం తదితర సచివాలయాల పరిధిలో నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. రేమిడిచర్ల సచివాలయ పరిధిలో ఎంపీపీ బత్తి రాములు పాల్గొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజా మద్దతు తెలుసుకున్నారు.

చేరువవుతూ ..చేసిన మేలు చెబుతూ


యడ్లపాడు: వైఎస్సార్‌సీపీ చేపట్టిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని పలు గ్రామాలు స్థానిక నాయకులు శనివారం నిర్వహించారు. వంకాలయపాడు పంచాయతీలోని బోయపాలెంలో ప్రారంభించి, కోట, కొండవీడు, కొత్తపాలెం పంచాయతీల్లో ప్రజా ప్రతినిధులు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన మేలును వివరించారు. కుటుంబ సభ్యుల అనుమతితో ఇళ్లకు, సెల్ ఫోన్లకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం వారి మద్దతు తెలుపుతూ మిస్డ్ కాల్స్ ఇచ్చారు. నియోజకవర్గ సచివాలయ ఇన్‌చార్జ్ విడదల రవి శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు, సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు, ఎంపీ సుబ్బారావు, షేక్ మహమ్మద్ యూనిస్, ఉప సర్పంచ్ మానం సాంబయ్య, ఎంపీటీసీ బి.బుల్లయ్య, నాయకులు షేక్ షంషుజుహా, షేక్ హుస్సేన్, వి.శ్రీనివాసనాయక్, షేక్ రసూల్ పాల్గొన్నారు.

ప్రజల నుంచి విశేష స్పందన


శావల్యాపురం: గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నట్లు వైస్సార్ సీపీ మండల కన్వీనర్ భీమని అంకారావు శనివారం తెలిపారు. గుంటుపాలెం, వయ్యకల్లు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించారు. ప్రజా మద్దతుతో మా నమ్మకం నువ్వే జగన్ సిక్కర్లు గృహాలకు అంటించారు. కారుమంచి సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబ శివరావు, పార్టీ నాయకులు కావూరి మాబు సుభానయ్య, దారా లింగారావు, అచ్చయ్య, కొర్రపాటి రామాంజనేయులు, దారా మోషే, ఆళ్ళ రాముడు పాల్గొన్నారు.



ప్రారంభ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బులు రామయ్య తదితరులు



కరపత్రాలు అందజేస్తున్న కౌన్సిలర్లు, నాయకులు



రేమిడిచర్ల సచివాలయ పరిధిలో ఎంపీపీ రాములు కరపత్రాల పంపిణీ

ఇద్దరు గైర్హాజరు

నాదెండ్ల: మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో శనివారం పదో తరగతి ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. సాతులూరు జెడ్పీ ఉన్నత పాఠశాల కేంద్రంలో 236 మంది విద్యార్థులకు ఒకరు, చిరుమామిళ్ళ నడికట్టు రామిరెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాల కేంద్రంలో 192 మందికి గాను ఒకరు గైర్హాజరయ్యారు. పోలీసులు మూడు కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. చీఫ్ సూపరింటెండెంట్‌లుగా బొడ్డుపల్లి శ్రీనివాసరావు, విజయభారతి, జానకీరామ్ వ్యవహరించారు.